

ఉష్ణోగ్రత

గరిష్ఠం 39.7

కనిష్ఠం 19.4

ఆధునిక పద్ధతుల్లో

సాగు లాభదాయకం

ఊరూరా 'రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు'

సాగు పద్ధతులు, ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన

5



శంషాబాద్ బస్‌స్టాండ్‌లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న డీసీపీ రాజేశ్

శంషాబాద్ బస్‌స్టాండ్‌లో మాక్ డ్రిల్

శంషాబాద్ రూరల్, మే 7 (ఆంధ్రజ్యోతి): భారత్, పాకిస్తాన్ ఉద్రిక్తల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆపరేషన్ అభ్యాస్ కార్యక్రమంలో భాగంగా బుధవారం శంషాబాద్ మున్సిపల్ కేంద్రంలో డీసీపీ రాజేశ్ ఆధ్వర్యంలో మాక్‌డ్రిల్ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీసీపీ మాట్లాడుతూ.. పాత పోలీస్‌స్టేషన్, బస్‌స్టాండ్, రాళ్లగూడ ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించినట్లు తెలిపారు. ఎయిర్ అటాక్ జరిగితే ప్రజలు సెల్లార్‌లలో దాచుకోవాలని సూచించారు. ఇంట్లో సిలిండర్లను బయటకు తీసుకువచ్చి లాక్ చేయాలన్నారు. ఎలాంటి ప్రమాదాన్నయినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. మున్సిపల్, రెవెన్యూ అధికారులతో కలిసి మాక్‌డ్రిల్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏసీపీ శ్రీనివాస్‌రావు, సీఐలు బాల్‌రాజ్, నరేందర్‌రెడ్డి, ఎస్సైలు శ్రీధర్, మహ్మద్ అర్షద్ అలీ ఖాన్, సిబ్బంది పాల్గొన్నారు.



'సిందూర్'పై సంబురం



ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

ఆమనగల్లు, మే 7(ఆంధ్రజ్యోతి): భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ విజయవంతంగా అమలు చేయడాన్ని హర్షిస్తూ ఆమనగల్లు పట్టణంలో బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో సంబురాలు జరుపుకున్నారు. బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ఎర్రవోలు శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు, మాజీ జడ్పీటీసీ కండె హరిప్రసాద్ హాజరయ్యారు. జాతీయ జెండాలు చేతబూని భారత సైన్యానికి సంఘీభావంగా శ్రీశైలం - హైదరాబాద్ జాతీయ రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించి పెద్దఎత్తున బాణాసంచా కాల్చారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాంపాల్‌నాయక్, బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు చెక్కాల లక్ష్మణ్, నాయకులు శ్రీకాంత్‌సింగ్, చెన్నకేశవులు, గోరటి నర్సింహ, రవిరాథోడ్, దుడ్డు కృష్ణయాదవ్, పద్మ ప్రశాంత్, శ్రీనివాస్, విష్ణు, మొక్తాల వెంకటయ్య, బుచ్చయ్య, ఉప్పుల నర్సింహ, గాజుల మల్లయ్య, రాములు, మల్లేశ్, భరత్, పెద్దయ్య పాల్గొన్నారు.

పాకిస్తాన్‌కు గట్టి సమాధానమిచ్చాం

» ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత సైన్యం పాకిస్తాన్‌కు గట్టి సమాధానమిచ్చిందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ భారత దేశ గౌరవాన్ని, సార్వభౌమత్వాన్ని ప్రపంచ పటంపై మరోసారి నిలిపిందన్నారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించే వరకు భారత సైన్యం ఆపరేషన్లను కొనసాగించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఉగ్రవాద నిర్మూలనలో కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కోరారు.



ఘనంగా బొడ్రాయి ఉత్సవాలు

కొందుర్గు మండల కేంద్రంలో బొడ్రాయి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. బొడ్రాయిని ప్రతిష్ఠించి రెండు సంవత్సరాలు కావడంతో వార్షికోత్సవం సందర్భంగా బుధవారం గ్రామస్తులు బోనాలతో తరలివెళ్లి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా భాజాభజంత్రీలతో ర్యాలీగా వెళ్లి బొడ్రాయి చుట్టూ ప్రదక్షిణలు చేశారు. ఈ వేడుకల్లో గ్రామస్తులు, మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

చౌదరిగూడ, మే 7(ఆంధ్రజ్యోతి)



అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయిస్తున్న కమిషనర్ బాలకృష్ణ

అక్రమ నిర్మాణాల కూల్చివేత

ఆదిబట్ల, మే 7(ఆంధ్రజ్యోతి): అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే సహించేదిలేదని మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ హెచ్చరించారు. మున్సిపల్ పరిధిలోని టీసీఎస్ ఎదురుగా మంగల్‌పల్లి 4వ వార్డులో అనుమతులకు మించి చేపట్టిన ఏడు అక్రమ నిర్మాణాలను డ్రిల్లింగ్ మిషన్, మున్సిపల్ సిబ్బంది సహాయంతో కూల్చివేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నిబంధనలు ఉల్లంఘించి నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనుమతులకు మించి చేపట్టిన నిర్మాణాలకు సంబంధించి బాధ్యులకు ఇప్పటికే నోటీసులు అందజేసినా కూడా 100 గజాల విస్తీర్ణంలో 5 అంతస్తులు చేపడుతున్నారని తెలిపారు. దాంతో అనుమతులకు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాలను కూల్చివేస్తున్నట్లు చెప్పారు.

జిల్లాలో ఉపాధి పనుల వివరాలు

జాబ్‌కార్డులు ఉన్న కుటుంబాలు	159,043
మొత్తం కూలీలు	2,61,493
పనులకు వెళ్లే కుటుంబాలు	27,745
పాల్గొంటున్న కూలీలు	40,183
ఉపాధి పనులకు వెళ్తున్న మహిళలు	27554
పనులకు హాజరవుతున్న పురుషులు	12629
గత ఏప్రిల్‌లో మొత్తం పనిదినాలు	3,31448
మహిళల పని దినాలు	2,24,739
పురుషుల పనిదినాలు	1,06,709



ఉపాధిలో ఆమెదే పైచేయి

పనులకు ఉత్సాహంగా హాజరవుతున్న మహిళలు



ఉపాధి హామీ పనుల్లో మహిళలే ప్రధాన కూలీలయ్యారు. పలుగు, పార పట్టుకొని పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారు. కూలీలకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకాన్ని పురుషుల కంటే మహిళలే ఎక్కువగా వినియోగించుకుంటున్నారు. సొంతూరులో పని చేస్తూ పురుషుల కంటే ఎక్కువ సంపాదిస్తున్నారు. వేసవిలో ఉపాధి హామీని సద్వినియోగం చేసుకుంటూ కుటుంబానికి ఆర్థికదన్నుగా నిలుస్తున్నారు. ప్రస్తుతం వ్యవసాయ పనులు తక్కువగా ఉండడంతో ఉపాధి పనులకు వెళ్తూ రోజుకు రూ.310 వరకు సంపాదిస్తున్నారు.

పలుగు, పార పట్టుకుని ముందుకు..

పురుషుల కంటే అధికంగా పనిదినాలు

మేలో 12 వేల కూలీల పెరుగుదల

అక్రమాలకు కళ్లెం వేసేందుకు గ్రామస్థాయిలో విజిలెన్స్

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి)

ఇటీవల ఉపాధి పనులకు ఇచ్చే మొత్తాన్ని ప్రభుత్వం స్వల్పంగా పెంచింది. దీంతో మహిళలు ఉపాధి పనులపై ఆసక్తి చూపిస్తున్నారు. భూమి అభివృద్ధి, చెరువు, కాల్వలు, తదితర పనుల్లో చురుకుగా పాల్గొంటూ పురుషుల కంటే ఎక్కువగా కూలి పొందుతున్నారు. వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుంటూ ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారు. ఉపాధి హామీ పథకం ప్రారంభ సమయంలో పురుషులే అధికంగా ఈ పనులకు వెళ్లేవారు. సొంతూరులోనే పనిచేసే

మిగతా 5వ పేజీలో...

'గ్రీన్‌ఫీల్డ్' బాధితులకు న్యాయం చేస్తాం

అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

మహేశ్వరం, మే 7(ఆంధ్రజ్యోతి): గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న ప్రతి రైతుకూ న్యాయం చేస్తామని అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు. వంద మీటర్ల గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డు నిర్మాణానికి రావిర్యాల నుంచి మీర్ఖాన్‌పేట వరకు 18 కిలోమీటర్లకు సంబంధించి భూసేకరణ, నష్టపరిహారం, పునరావాస, పునరుపాధి కల్పనకు తుక్కుగూడ మున్సిపల్ పరిధిలోని రావిర్యాల వార్డు కార్యాలయంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. భూసేకరణ ప్రత్యేకాధికారి రాజు ఆధ్వర్యంలో సభ నిర్వహిస్తుండగా కొందరు రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. కొంగరఖుర్ద్(ఎ), (బి) రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్లు 12, 13, 283, 284, 285, 79, 91లతో పాటు మరికొన్ని సర్వే నంబర్లలో 25 ఎకరాల భూమికి సంబంధించి 25 మంది రైతు కుటుంబాలు భూములు కోల్పోతున్నామని, వక్ఫ్, ప్రభుత్వ భూములను తాతల కాలం నుంచి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. తమ భూములకు మార్కెట్ ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అందరి అభిప్రాయాలతో నివేదికలు తయారు చేసి ప్రభుత్వానికి పంపిస్తామని, ప్రతీ రైతుకు న్యాయం జరిగేలా చేస్తామన్నారు. జీవనోపాధి కోల్పోయిన వారికి ఆర్ఎన్ఆర్ ప్యాకేజీ ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మార్కెట్ ధరకు మూడు రెట్లు పరిహారం ఇచ్చి రైతులను అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని, రైతులు సర్వేకు సహకరించాలని కోరారు. భూసేకరణ అధికారి రాజు, మహేశ్వరం తహసీల్దార్ సైదులు, డీటీ విజయ్‌కుమార్, ఆర్ఐ ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కుతున్నాం

ఒక్క ఏడాదిలోనే 57వేల ఉద్యోగాలు కల్పించాం



కొత్తూర్ ఉన్నత పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

» ప్రభుత్వ పాఠశాలల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు

» బీఆర్ఎస్ పదేళ్లు కాలయాపన చేసి మాపై విమర్శలా?

» ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

» కొత్తూరు, నందిగామలో అభివృద్ధి పనులు ప్రారంభం

కేంద్రానికి మద్దతు

దేశ సమగ్రతకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా తమ ప్రభుత్వం మద్దతునిస్తుందని మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు. తమ పార్టీ అధినేత రాహుల్ గాంధీ కూడా దేశ సమగ్రత, సామరస్యానికి మించింది ఏది లేదని స్పష్టం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఉగ్రవాదుల ఏరివేతకు భారత సైన్యం తీసుకుంటున్న చర్యలకు సంఘీభావం తెలిపారు.

షాద్‌నగర్, మే 7 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంక్షోభం నుంచి మెల్లమెల్లగా గట్టెక్కుతుందని పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. గత ప్రభుత్వం లక్షలాది కోట్లు వృథా చేసిందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేపడుతున్న ఆర్థిక క్రమశిక్షణ వల్ల రాష్ట్రం ఇప్పుడిప్పుడే కోలుకుంటుందన్నారు. తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను ప్రజలు నమ్మొద్దని కోరారు. బుధవారం రంగారెడ్డి జిల్లా నందిగామ, కొత్తూరు మండలాలో నాట్కో ట్రస్ట్ నిర్మించిన స్కూల్ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలను ఆయన ప్రారంభించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ ప్రజలకు

మిగతా 5వ పేజీలో...

రేపు వాహనాల వేలం

ఆమనగల్లు, మే7(ఆంధ్రజ్యోతి): ఆమనగల్లు, కడ్తాల్, మాడ్గుల, తలకొండపల్లి మండలాల పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడ్డ వాహనాలకు శుక్రవారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయం వద్ద వేలం నిర్వహిస్తున్నట్లు సీఐ బద్యానాథ్ చౌహాన్ తెలిపారు. ఆసక్తి గల వారు రూ.10 వేలు డిపాజిట్ చెల్లించి ఉదయం 10.30 గంటలకు ప్రారంభమయ్యే వేలంపాటలో పాల్గొనాలని కోరారు.

అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

ఆమనగల్లు, మే7(ఆంధ్రజ్యోతి): ఆమనగల్లు మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవిని కోరారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో టీపీసీసీ కార్యదర్శి మధుసూదన్‌రెడ్డితో కలిసి వినతిపత్రం అందజేశారు. ఆమనగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల భూవివాదాన్ని పరిష్కరించాలని కోరారు. మున్సిపాలిటీలో పార్కుల ఏర్పాటు, సీసీ రోడ్లు, అంతర్గత మురుగు కాల్వల నిర్మాణానికి నిధులు అందించాలని కోరగా ఎంపీ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.



మాట్లాడుతున్న స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి

స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యం

» స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి

» చేవెళ్లలో నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ ముఖ్య నేతల సమావేశం

చేవెళ్ల, మే 7 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి అన్నారు. బుధవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం నియోజకవర్గ ఇన్‌చార్జి పామెన భీంభరత్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి డీసీసీ జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, రాష్ట్ర డెయిరీ ఫామ్ చైర్మన్ గుత్త అమిత్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, రాష్ట్ర పొల్యూషన్ బోర్డు సభ్యుడు చింపుల సత్యనారాయణరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, నియోజకవర్గం పరిశీలకుడు దరాసింగ్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్‌లో కష్టపడిన కార్యకర్తలకు, నాయకులకు వంద శాతం న్యాయం చేస్తామన్నారు. చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి భీంభరత్ మాట్లాడుతూ.. పార్టీలో కష్టపడిన వారికి కాకుండా వలస వచ్చిన నాయకులకు పదవులు వస్తున్నాయని వాపోయారు. సమావేశంలో పీసీసీ నాయకులు గౌరీసతీష్, పీఏసీఎస్ చైర్మన్లు దేవర వెంకట్‌రెడ్డి, నక్క బుచ్చిరెడ్డి, మండలాల అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, మాణెయ్య, వెంకటయ్య, జనార్దన్‌రెడ్డి, చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్లు పెంటయ్యగౌడ్, సురేందర్‌రెడ్డి, చేవెళ్ల మున్సిపాల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అధికార పార్టీలో లుకలుకలు

కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గంలో రెండు వర్గాల మధ్య విభేదాలు బయటపడ్డాయి. సమావేశానికి ఎమ్మెల్యే కాలె యాదయ్యతోపాటు ఆయన వర్గం నాయకులు దూరంగా ఉన్నారు. భీంభరత్ వర్గం నాయకులే అధికంగా సమావేశంలో కన్పించారు. ఇటీవల నవాబ్‌పేట్ మండలంలో కాంగ్రెస్ నాయకులకు జరిగిన అవమానాన్ని మండలాధ్యక్షుడు వెంకటయ్య వివరించి ఆవేదన వ్యక్తం చేశారు. శంకర్‌పల్లి మండల అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి తనకు మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్తామని ఇవ్వలేదని ఆరోపించారు. స్పందించిన శివసేనారెడ్డి మాట్లాడుతూ.. రెండు గ్రూప్‌లు, వర్గాల మధ్య ఉన్న విభేదాలకు తొందరలోనే పరిష్కారం చూపేలా బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు.



పెండింగ్ వేతనాలు చెల్లించాలి

తాండూరు, మే 7(ఆంధ్రజ్యోతి):మినీ అంగన్‌వాడీలను మెయిన్ అంగన్‌వాడీ టీచర్లుగా ప్రమోట్ చేసిన ప్రభుత్వం 12నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం తాండూరులో మాట్లాడారు. పోరాడి విజయం సాధించిన మినీ అంగన్‌వాడీ టీచర్లకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. 2024 జనవరిలోనే మినీలను మెయిన్ అంగన్‌వాడీ టీచర్లుగా ప్రమోట్ చేసినా జీవో ఇవ్వక వేతనాలు పెండింగ్‌లో పెట్టారన్నారు.

కాంగ్రెస్‌కు మాజీ సర్పంచ్ రాజీనామా

తాండూరు రూరల్, మే 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని అల్లాపూర్ మాజీ సర్పంచ్ నందిని, ఆమె భర్త మాజీ ఉపసర్పంచ్ యాదయ్యగౌడ్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు బుధవారం పేర్కొన్నారు. రాజీనామాను యాదయ్యగౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జన్నె నాగప్పకు అందజేశారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మనోహర్‌రెడ్డి గెలుపు కోసం కష్టపడి పనిచేశామని, ఇప్పుడు పార్టీలో తమకు గుర్తింపే లేదని వాపోయారు.

కళాశాల నిర్మాణానికి విరాళం

చౌదరిగూడ, మే7(ఆంధ్రజ్యోతి): కొందుర్గు మండల పరిధిలోని ఆగిర్యాల గ్రామంలోని నాగార్జున హేచరీస్ యాజమాన్యం షాద్‌నగర్ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళాన్ని అందజేసింది. ఈమేరకు బుధవారం కాంగ్రెస్ పార్టీ కొందుర్గు మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి ద్వారా విరాళాన్ని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు అందజేశారు. కార్యక్రమంలో చెంది తిరుపతిరెడ్డి, పురుషోత్తంరెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నీటిఎద్దడి తలెత్తకుండా చూడాలి

శంకర్‌పల్లి, మే 7(ఆంధ్రజ్యోతి): వేసవికాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని గ్రామ కార్యదర్శులను శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్యగౌడ్ ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఆయన ప్రత్యేకాధికారి సురేష్‌బాబుతో కలిసి గ్రామ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా చూసుకోవాలని, నీళ్లు సరిపోనియెడల ట్యాంకర్లతో సరఫరా చేయించాలన్నారు. ఇందిరమ్మఇళ్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

జీవాలకు 'గాలికుంటు' టీకాలు వేయించాలి

శంకర్‌పల్లి, మే 7(ఆంధ్రజ్యోతి): పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని మహారాజ్‌పేట్ పశువైద్యాధికారి శ్రావణిగౌడ్ తెలిపారు. పిల్లిగుండ్ల గ్రామంలో బుధవారం ఆమె పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్యుల సూచన మేరకు పశువుల పట్ల రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

చౌదరిగూడ, మే7(ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని బీఆర్ఎస్ యువ నాయకుడు మురళీ యాదవ్ అన్నారు. బుధవారం జిల్లేడ్ చౌదరిగూడ మండలంలోని పార్టీ కార్యాలయంలో నాయకులతో సమావేశం నిర్వహించారు. క్షేత్రస్థాయిలో పర్యావరణంపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం, స్వచ్ఛందసంస్థలు, పర్యావరణ ప్రేమికులపై ఉందన్నారు. అనంతరం చింతకుంట తండాకు చెందిన వినోద్ గ్రీన్‌ఇండియా ఛాలెంజ్ మండల కో-ఆర్డినేటర్‌గా ఎన్నికైన సందర్భంగా సన్మానించారు. కార్యక్రమంలో సయ్యద్ హఫీజ్, బాబురావు, జబ్బార్, ఇస్మాయిల్, మల్లేష్, రాంచరణ్, పాండు, శివరాజ్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ దేశ ప్రజల ఆస్తి

● స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్


సమావేశంలో మాట్లాడుతున్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

వికారాబాద్, మే 7 (ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ ఒక కులానికో, మతానికో సంబంధించిన వారు కాదని, వారు ఈ దేశ ప్రజల ఆస్తి అని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్నెపల్లిలో 12 అడుగుల అంబేడ్కర్ కాంస్య విగ్రహాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ అంబేడ్కర్ ఒక చరిత్ర కాదని.. నేటి వాస్తవానికి ప్రతీక కొనియాడారు. అంబేడ్కర్ ఆలోచనకు అనుగుణంగా సీఎం రేవంత్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని, దేశ చరిత్రలోనే మొదటి సారిగా ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ అన్నారు. ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అన్ని రంగాల్లో ప్రావీణ్యం కలిగి ఉండడం వల్లనే దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాజ్యాంగ రచనకు ఆయన సేవలు తీసుకోవడం జరిగిందన్నారు. చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ అంబేడ్కర్‌ను యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు రాంమోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, కాలే యాదయ్య, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ సుధీర్, ఉస్మానియా యూనివర్శిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఖాసీం, శుభప్రద్ పటేల్, వడ్లనందు, సుధాకర్ రెడ్డి, కిషన్ నాయక్, ఎర్రవల్లి జాఫర్, మహిపాల్ రెడ్డి, విగ్రహ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి

పేర్ల కోసం గొడవ.. శిలాఫలకం ధ్వంసం

అంబేడ్కర్ 12 అడుగులు విగ్రహ ఏర్పాటులో భాగంగా పలువురు నేతల మధ్య గొడవ చెలరేగింది. విగ్రహం ఏర్పాటు చేసే శిలాఫలకంలో తమ పేర్లు లేవని ఓవర్గం ఆవేదనతో ఆశిలాఫలాకాన్ని ధ్వంసం చేసింది. దీంతో మంగళవారం అర్ధరాత్రి రెండు వర్గాలుగా విడిపోవడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. తమ పేర్లు లేవని కొందరూ అంటే మా పేర్లు ఉన్నందుకే కావాలని శిలాఫలకం పగలగొట్టారని మరి కొందరూ వాగ్వాదానికి దిగారు. దీంతో పోలీసులు కలుగచేసుకుని సముదాయించి శిలాఫలకం లేకుండానే విగ్రహాన్ని ప్రారంభించారు.

వైభవంగా వేంకటేశ్వరుడి కల్యాణం

మూడుచింతలపల్లి,మే 7(ఆంధ్రజ్యోతి): కేశవరంలో ఉన్న శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా కల్యాణాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి హాజరై స్వామి వారికి పూజలు చేశారు. నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు. ఏఎంసీ చైర్మన్ నర్సింహులు, మాజీసర్పంచ్‌లు పాల్గొ


కల్యాణంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి



















నివాళులర్పిస్తున్న నాయకులు

అల్లూరికి ఘన నివాళి

కేశంపేట, మే 7(ఆంధ్రజ్యోతి): బ్రిటీష్ పాలకులపై వీరోచిత పోరాటం చేసిన అల్లూరి సీతారామరాజు వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం ఘనంగా నివాళులర్పించారు. మండల కేంద్రంలో అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి ఎం. శివాజీ, గడ్డమీది రాములు, మణికంత, శ్రీనివాస్, బాలస్వామి, పాలాది శ్రీనివాస్, లిక్కి ఆంజనేయులు, శివగౌడ్, తదితరులున్నారు.

సీపీఐ సెమినార్‌ను విజయవంతం చేయాలి

చేవెళ్ల, మే 7(ఆంధ్రజ్యోతి): సీపీఐ ఆవిర్భవించి వందేళ్లు పూర్తయిన సందర్భంగా ఈనెల 10వ తేదీన నిర్వహించే సెమినార్‌ను విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె.రామస్వామి తెలిపారు. ఈమేరకు బుధవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి సెమినార్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. జిల్లా స్థాయి సెమినార్‌ను చేవెళ్ల పట్టణ కేంద్రంలోని అంబేడ్కర్ భవన్‌లో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మండల కార్యదర్శి సత్తిరెడ్డి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణచారి, మండలాధ్యక్షురాలు మంజుల, బీకేఎంయూ జిల్లా అధ్యక్షుడు అంజయ్య, నాయకులు కృష్ణగౌడ్, సుభాష్‌రెడ్డి, శ్రీను తదితరులున్నారు.

సమ్మెను జయప్రదం చేయాలి



ఆర్డీవోకు నోటీసు ఇస్తున్న బాల్‌రాజ్

కందుకూరు, మే 7(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాన్ని అణచివేయడానికి కుట్రలు పన్నిందని.. ఈనెల 20న చేపట్టనున్న దేశవ్యాపిత సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్ కోరారు. ఈమేరకు బుధవారం ఆర్డీవో కె.జగదీశ్వర్‌రెడ్డికి మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి సమ్మె నోటీసు అందజేశారు. నోటీసును కలెక్టర్ నారాయణ రెడ్డికి పంపనున్నట్లు ఆర్డీవో తెలిపారు.


కొర్వి బాలకృష్ణకు డాక్టరేట్



డాక్టరేట్ అందుకుంటున్న బాలకృష్ణ

కందుకూరు, మే 7(ఆంధ్రజ్యోతి): గూడూరుకు చెందిన కొర్వి బాలకృష్ణ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. ఉస్మానియా జేఏసీ నాయకులతో కలిసి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు ముందుండి పోరాటం చేస్తూనే ఆయన ఎన్‌హాన్సింగ్ సాఫ్ట్ స్కిల్స్ త్రు లిటరేచర్ ఎమాంగ్ స్టూడెంట్స్ ఆఫ్ ప్రొఫెషనల్ కోర్సెస్ ఇన్ తెలంగాణ-ఒక అధ్యయనంపై పరిశోధన చేపట్టారు. బుధవారం కళాశాల పర్యవేక్షకులు కొండా నాగేశ్వర్‌రావు డాక్టరేట్ అందించారు.

ఏడీఏకు ఘన సన్మానం



కేశంపేట, మే 7(ఆంధ్రజ్యోతి): మండల ప్రత్యేకాధికారి, షాద్‌నగర్ ఏడీఏ రాజరత్నం పదోన్నతిపై వెళ్తున్న సందర్భంగా బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు సన్మానించారు. నారాయణపేట జిల్లా ఆత్మా ప్రాజెక్టు డైరెక్టరుగా ఆయన బదిలీపై వెళ్తున్నారు. అధికారులు శాలువ, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. తహసీల్దార్ అజాంఅలీ, ఎంపీడీవో రవిచంద్రకుమార్ రెడ్డి, ఆర్ఐ నివేదిత, ఎంపీవో కిష్టయ్య, ఏపీవో అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కుతున్నాం

(3వ పేజీ తరువాయి)

ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుంటే ప్రతిపక్షాలు తమపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఒక్క ఏడాదిలో 57వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డిది అన్నారు. రాష్ట్ర ఆర్థిక పురోగతి కోసం పెట్టుబడులను ఆకర్షిస్తున్నామన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి విదేశీ పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారన్నారు. ఉపాధి కల్పనలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అంతర్జాతీయ ప్రమాణాలు పెంచి తరగతి గదులను డిజిటలైజేషన్ చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించడంతోపాటు, మెగా డీఎస్సీ ద్వారా 10 వేల ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేశామన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గానికి పెద్దఎత్తున ఇందరమ్మ ఇళ్లను కేటాయించినట్లు తెలిపారు. దశలవారీగా అర్హులందరికీ ఇళ్లు వస్తాయన్నారు. త్వరలోనే అర్హులందరికీ తెల్లరేషన్ కార్డులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, న్యాట్కో సంస్థ ప్రతినిధులు లక్ష్మీనారాయణ, పీఆర్‌కే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



నందిగామ : తాటిగడ్డ తండాలో సేవాలాల్ ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

'నాట్కో' సేవలు అజరామరం

రూ.5 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభం

కొత్తూర్/నందిగామ, మే 7 (ఆంధ్రజ్యోతి): విద్య, వైద్య, తాగునీటి రంగాల్లో నాట్కో ట్రస్ట్ చేస్తున్న సేవలు అజరామరమని రాష్ట్ర ఐటీ, ఇండస్ట్రీస్ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కొనియాడారు. రూ.3 కోట్లతో అత్యాధునిక హంగులతో కొత్తూర్‌లో నిర్మించిన ఉన్నత పాఠశాల భవనాన్ని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో కలిసి బుధవారం ప్రారంభించారు. అలాగే నందిగామ మండలంలో రూ.2 కోట్లతో తాటిగడ్డతండాలో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనం, అంగన్‌వాడీ భవనం, మేకగూడలో గ్రామ పంచాయతీ భవనం, సంఘీగూడ, నందిగామ మండల కేంద్రంలో అంగన్‌వాడీ భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్తూర్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని, నాట్కో ట్రస్ట్ సామాజిక బాధ్యతగా ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో ఉన్నత పాఠశాల భవనం నిర్మించడం అభినందనీయమన్నారు. పాఠశాల ఆవరణలో మంత్రి, ఎమ్మెల్యే మొక్కలు నాటారు. మంత్రి, ఎమ్మెల్యేకు విద్యార్థులు మార్చ్‌పాస్ట్‌తో ఘన స్వాగతం పలికారు

షాద్‌నగర్ అభివృద్ధికి ఎంతైనా చేస్తాం

షాద్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేస్తున్న కృషి అమోఘమని మంత్రి శ్రీధర్‌బాబు ప్రశంసించారు. షాద్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతైనా చేసేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉందన్నారు. అనంతరం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో విద్య, వైద్యం అభివృద్ధితోపాటు, ఇతర రంగాలకు నాట్కో ట్రస్టు చేయూతనందించడం అభినందనీయమని ఆయన అన్నారు. అత్యాధునిక హంగులతో నిర్మించిన కొత్తూర్ ఉన్నత పాఠశాల కార్పొరేట్ స్థాయికి మించి ఉందన్నారు. అనంతరం నాట్కో వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నిరుద్యోగులు నైపుణ్యం సాధిస్తే ఉద్యోగావకాశాల్లో ప్రాధాన్యం లభిస్తుందన్నారు. ఆయా కార్యక్రమాల్లో జాయింట్ కలెక్టర్ ప్రతిమాసింగ్, డీఈవో సుశీంద్రరావు, తహసీల్దార్లు రవీందర్‌రెడ్డి, రాజేశ్వర్, ఎంపీడీవోలు డాక్టర్ అరుంధతి, సుమతి, ఎంఈవో అంగోర్‌నాయక్, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, పూర్వపు ప్రధానోపాధ్యాయురాలు భాగ్యమ్మ, షాద్‌నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్‌అలీఖాన్, నాట్కో డైరెక్టర్ పీఎస్ఆర్‌కే ప్రసాద్, హెచ్ఆర్ సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ, సీనియర్ జీఎం సత్యనారాయణ, జీఎంలు సాంబశివరావ్, రమేష్‌రాజు, డీజీఎం ప్రసాద్, నాట్కో ట్రస్టుకు చెందిన వంశీ, మదన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దేవేందర్‌యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ జోలీ రవీందర్, కౌన్సిలర్లు మహాదేవేందర్‌ముదిరాజ్, మాదారం నర్సింహాగౌడ్, సోమ్లనాయక్, మాజీ ఎంపీపీలు జె.వేణుగోపాల్‌గౌడ్, శివశంకర్‌గౌడ్, మాజీ సర్పంచ్ జెనిగె జగన్, కాంగ్రెస్ ఆయా మండలాలధ్యక్షులు హరినాథ్‌రెడ్డి, నర్సింహులు, నాయకులు కృష్ణారెడ్డి, అంబటి ప్రభాకర్, గోవర్ధన్‌గౌడ్, రఘు, శేఖర్‌రెడ్డి, వీర్లగూడెం గోపాల్‌గౌడ్, జిల్లెల రాంరెడ్డి, చింతకింది రాజేందర్‌గౌడ్, ఇబ్రహీం, కొమ్ము కృష్ణ, సత్తయ్య, సురేందర్, గోవింద్‌నాయక్, రాజునాయక్, కుమారస్వామిగౌడ్, చంద్రపాల్‌రెడ్డి, పాండురంగారెడ్డి, నర్సింహులు, విజయ్‌నాయక్, ఏనుగొండ రమేష్, జ్ఞానేశ్వర్, రవీందర్, జగదీశ్వర్‌గౌడ్, పీఈటీ నవనీత, న్యాయవాది అంజయ్య పాల్గొన్నారు.

సేవాలాల్ ఆలయ నిర్మాణానికి భూమిపూజ

నందిగామ, మే 7(ఆంధ్రజ్యోతి): నందిగామ మండలంలోని తాటిగడ్డతండాలో నూతనంగా నిర్మిస్తున్న సేవాలాల్ ఆలయ నిర్మాణానికి మంత్రి దుద్దిళ్ల శ్రీదర్‌బాబు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో కలిసి భూమిపూజ చేశారు. దర్గా రోడ్డులో చాకలిగుట్టతాండాలో మాజి సర్పంచ్ రాజునాయక్ ఆర్థిక సహకారంతో నూతనంగా నిర్మించిన బస్ స్టాండ్, చలివేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గిరిజనులు ఘనస్వాగతం పలకగా వారితో కలిసి మంత్రి, ఎమ్మెల్యే నృత్యం చేశారు. శివశంకర్‌గౌడ్, జంగ నర్సింహులు, కొమ్ము కృష్ణ, చంద్రపాల్‌రెడ్డి, కుమార్‌గౌడ్, రమేశ్, లక్ష్మణ్‌నాయక్, జ్ఞానేశ్వర్, రవీందర్, పాండురంగారెడ్డి, రాజు, సూక్యనాయక్, విజయ్‌నాయక్ పాల్గొన్నారు.

మంత్రి శ్రీధర్‌బాబు పర్యటనలో తోపులాట

నందిగామ మండలంలో బుధవారం నాట్కో ట్రస్టు సహకారంతో నిర్మించిన అంగన్‌వాడీ, గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐటీ, పరిశ్రమల శాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పర్యటనలో తోపులాట చోటుచేసుకుంది. నందిగామ మండలకేంద్రంలో స్థానిక నాయకులు మంత్రి మీదకు తోసుకుంటూ వెళ్తుండగా ఆయన సెక్యూరిటీ వారిని పక్కకు తోసేసారు. ఈ తోపులాటలో మంత్రి శ్రీధర్‌బాబు సెక్యూరిటీతో పాటు నందిగామ మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ కిందపడ్డారు. ఎట్టకేలకు మంత్రి, ఎమ్మెల్యే శంకర్ జోక్యంతో గొడవ సద్దుమణిగింది. కాగా, ఈ వీడియో ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది.

ఘనంగా వాసవీమాత జయంత్యుత్సవాలు

ఆమనగల్లు, మే7(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో బుధవారం వాసవీ మాత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంతో పాటు సమీప గ్రామాల నుంచి భక్తులు, మహిళలు,ఆర్యవైశ్య సంఘం నాయకులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ఆలయ చైర్మన్ వీరబొమ్మ రామ్మోహన్ ఆధ్వర్యంలో భక్తులకు విశాల వసతులు ఏర్పాటు చేశారు. ఉదయం సుప్రభాత సేవతో అమ్మవారికి మేలుకొలుపు పాడారు. అనంతరం మూలవిరాట్‌ను పట్టు వస్త్రాలు, నగలతో అలంకరించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మహిళలచే ఉయ్యాల కార్యక్రమం చేపట్టారు. సామూహిక కుంకుమార్చన కార్యక్రమంలో సంప్రదాయాన్ని చాటింది. మాజీ జడ్పీటీసీ హరిప్రసాద్, శ్రీరామ దూత పీఠాధిపతి శివానందస్వామి, నిర్వాహకులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యాచారం : మండల కేంద్రంలోని వివిధ గ్రామాలకు చెందిన ఆర్యవైశ్యులు వాసవీ కన్యకాపరమేశ్వరి జయంత్యుత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాత చిత్రపటానికి పూలమాలలువేసి పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘ నాయకులు డాక్టర్ పి.రవీందర్ గుప్త, ఆకుల అనంతం, రాజు, నరేశ్, తదితరులున్నారు.



ఆమనగల్లు : డోలారోహణంలో మహిళలు

చేవెళ్ల : వాసవి కన్యకాపరమేశ్వరి జయంతిని చేవెళ్ల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మలిపెద్ది వెంకటేశంగుప్తా, వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ కమిటీ అధ్యక్షుడు కుంచం శివకుమార్‌గుప్తా, మహిళ అధ్యక్షురాలు మందుముల సరితల ఆధ్వర్యంలో వాసవి మాత జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. గణపతి హోమం, పాలాభిషేకాలు, పంచామృత అభిషేకాలు, కుంకుమార్చన, ప్రత్యేక పూజలు చేశారు. ఉడుత రఘు, మందుమూల ప్రభు, శ్రీను, కుంచం నవీన్‌కుమార్, సతీష్, రెడ్డిశెట్టి మధు, రెడ్డిశెట్టి శ్రీను, గడ్డం నాగరాజు, కుంచం వేణు, తదితరులున్నారు.



యాచారం : పూజలో ఆర్యవైశ్యులు

ఆధునిక పద్ధతుల్లో సాగు లాభదాయకం

మంచాల, మే 7(ఆంధ్రజ్యోతి): ఆధునిక పద్ధతుల్లో సాగు లాభదాయకమని వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ రాంప్రకాష్ అన్నారు. రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆరుట్లలో పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రొ.జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్రవేత్తలు డా.రాంప్రకాష్, డా.పద్మజలు సదస్సులో పాల్గొని మాట్లాడారు. యూరియా వాడకంలో మెళకువలు పాటించాలన్నారు. పంటలకు అవసరమైన మేరకు రసాయనాలను వినియోగించాలని సూచించారు. నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంచుకోవాలన్నారు. పంటల మార్పిడితో నాణ్యమైన అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. సరైన యాజమాన్య పద్ధతులను అవలంబించాలన్నారు. ఉద్యానవన పంటల సాగుకు సంబంధించి సబ్సిడీ పరికరాలు, మల్చింగ్, పందిరి, డ్రిప్ తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఏవో కృష్ణ మోహన్, ఏఈవోలు లింగస్వామి, నిఖిత, పరిశోధన విద్యార్థులు రాజశేఖర్, పార్వతి తదితరులు పాల్గొన్నారు.



మాడ్గుల : అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు



ఆమనగల్లు : మాట్లాడుతున్న శాస్త్రవేత్త డాక్టర్ మాధవి

నేల స్వభావాన్ని బట్టి సాగు చేయాలి

ఆమనగల్లు : నేల స్వభావాన్ని బట్టి రైతులు పంటలు సాగుచేసి పెట్టుబడులు తగ్గించుకొని దిగుబడులు పెంచుకోవాలని శాస్త్రవేత్తలు డాక్టర్ మాధవి, సూక్తసర్కార్‌లు అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని రైతువేదికలో బుధవారం రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. రైతులకు పంటలసాగు, విత్తనాల ఎంపిక, భూసార పరీక్షలు, ఆరుతడి పంటలు, చీడ పీడలనివారణ గూర్చి అవగాహన కల్పించారు. ఏఈవోలు భూదేవి, మీనాక్షి, నిఖిత, కేదార్, యూనివర్సిటీ విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులు వాడాలి

మాడ్గుల : రసాయనిక ఎరువులను తగ్గించి సేంద్రియ ఎరువులను వాడాలని, ప్రతీయేటా పంట మార్పిడి చేస్తూ అధిక దిగుబడి పొందాలని శాస్త్రవేత్తలు డాక్టర్ మురళి, డాక్టర్ ప్రవీణ్‌లు రైతులకు సూచించారు. మండల కేంద్రంలోని రైతువేదికలో అవగాహన కల్పించారు. పొలం గట్లపై చెట్లను పెంచాలని సూచించారు. ఏవో అరుణకుమారి, వ్యవసాయ విస్తరణాధికారులు విద్యార్థులున్నారు.



ఆరుట్ల : అవగాహన కల్పిస్తున్న డాక్టర్ రాంప్రకాష్

రైతు సంక్షేమ కార్యక్రమాల్లో తెలంగాణ ఆదర్శం

ఆమనగల్లు, మే 7(ఆంధ్రజ్యోతి): రైతు సంక్షేమ కార్యక్రమాల అమలలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ యాట గీతనర్సింహ అన్నారు. మార్కెట్ యార్డ్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం గీతనర్సింహ సందర్శించారు. రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ధాన్యం తూకాలు వేగవంతం చేయాలని, రైతులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు. సొంత డబ్బుతో ఏర్పాటుచేసిన మధ్యాహ్న భోజన కేంద్రాన్ని పరిశీలించి నాయకులతో కలిసి కార్మికులు, రైతులకు భోజనాన్ని వడ్డించారు.

ఉపాధిలో ఆమెదే పైచేయి

(3వ పేజీ తరువాయి)

అవకాశం ఉండడంతోపాటు కూలి కూడా గిట్టుబాటు కావడంతో మహిళలు క్రమేపీ ఉపాధి హామీ పనుల వైపు మొగ్గు చూపారు. వ్యవసాయ పనులు లేని రోజుల్లో ఉపాధి పనులకే మొగ్గు చూపుతున్నారు. ఉపాధి కూలి డబ్బులు కూడా గతంలో కంటే త్వరగానే చేతికి అందుతుండడంతో మహిళలు ఈ పనులపై ఆసక్తి చూపుతున్నారు. పురుషులు మాత్రం వ్యవసాయ పనుల్లో ఎక్కువ డబ్బులు వస్తుండడంతో ఆ పనులకే వెళ్తున్నారు. దాదాపు అన్ని గ్రామాల్లోనూ ఉపాధి పనుల్లో మహిళలే అధికంగా హాజరవుతున్నారు. మహిళలు ఎక్కువగా చెరువు కాల్వల పూడికతీతతోపాటు మట్టి రోడ్ల నిర్మాణ పనుల్లో పాల్గొంటున్నారు.

సగానికంటే ఎక్కువ పని దినాలు

జిల్లాలో మొత్తం 1,59,043 జాబ్‌కార్డులు కలిగిన కుటుంబాలు ఉండగా ఇందులో 2,61,493 మంది కూలీలు తమ పేర్లు నమోదు చేసుకున్నారు. ప్రస్తుతం 27,745 కుటుబాలకు చెందిన వారే కూలి పని చేస్తున్నారు. జిల్లాలో ప్రస్తుతం 40,183 మంది ఉపాధి కూలీలు ప్రతిరోజూ పనిచేస్తున్నారు. గత నెలతో పోలిస్తే దాదాపు 12వేల మంది కూలీలు పెరిగారు. ఇదిలా ఉంటే ప్రస్తుతం జిల్లాలో ఉపాధి పనుల్లో 27,554 మంది మహిళలు పనిచేస్తుండగా, 12,629 మంది పురుషులు హాజరవుతున్నారు. గడిచిన ఏప్రిల్ మాసంలో జిల్లాలో మొత్తం ఉపాధి కూలీలకు 3,31,448 మందికి పనిదినాలు కల్పించగా ఇందులో 2,24,739 పని దినాలు మహిళలవే కావడం గమనార్హం.

గ్రామస్థాయిలో విజిలెన్స్

ఉపాధి హామీ పథకాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రభుత్వం సరికొత్త చర్యలు చేపట్టింది. గ్రామ పంచాయతీ స్థాయిలో నిఘా పర్యవేక్షణ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ కమిటీల ఏర్పాటుకు మార్గదర్శకాలు విడుదల చేస్తూ ప్రభుత్వం కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేసింది. తొలిసారిగా గ్రామస్థాయిలో ఏర్పాటు చేస్తున్న కమిటీ ఉపాధి హామీలో అక్రమాలను కళ్లెం వేస్తుందని ప్రభుత్వం చెబుతోంది. కొత్తగా ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల ప్రకారం ప్రతి కమిటీలో ఐదుగురు చొప్పున సభ్యులు ఉంటారు. కమిటీలో మండల ప్రత్యేకాధికారి, పంచాయతీ కార్యదర్శి, మహిళా సంఘ సభ్యురాలు, స్వచ్ఛంద సంస్థ సభ్యుడితోపాటు ఒక ఉపాధి కూలీ సభ్యులుగా ఉంటారు. వీరంతా ఉపాధి పనులు జరిగిన వారానికి క్షేత్రస్థాయికి వెళ్లి తనిఖీ చేస్తారు. ఈ నివేదికను మండల పరిషత్ అధికారికి పంపుతారు. మండల అధికారులు వీటిని పరిశీలించి కలెక్టర్‌కు నివేదిక ఇస్తారు. గతంలో జరిగిన సామాజిక తనిఖీల్లో పెద్దఎత్తున నిధులు స్వాహా అయినట్లు తేలిన విషయం తెలిసిందే. వీటికి అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంది.

క్రైం కార్నర్

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

శంషాబాద్ రూరల్, మే 7(ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో మహిళ మృతిచెందిన సంఘటన శంషాబాద్ మండలంలో జరిగింది. సీఐ నరేందర్‌రెడ్డి కథనం మేరకు.. శంషాబాద్ మండలంలోని పెద్దషాపూర్ చెందిన కుక్కల ఆంజనేయులు ఈ నెల 6న(మంగళవారం) అదే గ్రామానికి చెందిన బడంట్ల హారిక(25) తల్లి సత్యమ్మకు ఫోన్ చేసి ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిందని తెలిపాడు. సమాచారం అందుకున్న సత్యమ్మ ఆసుపత్రికి వెళ్లి చూసింది. అయితే, హారిక మృతిపై తనకు అనుమానం ఉందని బుధవారం శంషాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరేందర్‌రెడ్డి తెలిపారు.

భూ తగాదా.. దాయాదుల ఘర్షణ

● క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించిన పోలీసులు

యాచారం, మే 7(ఆంధ్రజ్యోతి): భూ తగాదాలో దాయాదులు ఘర్షణకు దిగడంతో మండల పరిధిలోని మీసాల తండాలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. యాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని మీసాల తండాకు చెందిన రజిత, సేవలి, గోవిందు, జైపాల్, అంశి తదితరులు భూ వివాదం కారణంగా మంగళవారం సాయంత్రం కర్రలు, రాళ్లతో దాయాదులైన రాకేష్, రాంజీలపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను యాచారం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స చేయించి నగరంలోని కామినేని ఆసుపత్రికి తరలించారు. ఈ నేపథ్యంలో తండాలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఇంటి తాళం విరగ్గొట్టి చోరీకి యత్నం

చౌదరిగూడ, మే 7(ఆంధ్రజ్యోతి): ఇంటి తాళం పగులగొట్టి చోరీకి యత్నించిన ఘటన జిల్లేడ్ చౌదరిగూడ మండల పరిధిలోని రావిర్యాలలో చోటుచేసుకుంది. ఎస్సై విజయ్ కథనం మేరకు.. రావిర్యాలకు చెందిన ఎల్లారెడ్డి కుటుంబ సభ్యులకు ఇటీవలే ఓ మర్డర్ కేసులో శిక్ష పడింది. ఈక్రమంలో 10-04-2025న వారు జైలుకెళ్లడంతో ఎల్లారెడ్డి అల్లుడు బుగ్గారెడ్డి ఇంటికి తాళం వేసి స్వగ్రామం బండఎల్కిచర్లకు వెళ్లిపోయాడు. అయితే, 07-05-2025(బుధవారం) మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో బుగ్గారెడ్డి తన తోడల్లుడు మాధవరెడ్డిలు ఇంటికి వెళ్లి చూడగా తాళం పగులగొట్టి ఉంది. లోపలికి వెళ్లి చూడగా బీరువాలో ఉన్న వస్తువులు ఎక్కడివక్కడే ఉన్నాయి. ఎలాంటి వస్తువులు, ఇతరత్రా చోరీకి గురికాలేదని ఫిర్యాదులో పేర్కొనట్లు ఎస్సై తెలిపారు. రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళం పగలగొట్టి దొంగతనం చేయడానికి యత్నించారిని, వారిపై చర్యలు తీసుకోవాలని బుగ్గారెడ్డి ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

భారత సైన్యానికి మద్దతుగా ర్యాలీ



ఆమనగల్లు : ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఆమనగల్లు, మే 7(ఆంధ్రజ్యోతి): భారత సైన్యానికి మద్దతుగా ఆపరేషన్ సిందూర్‌ను అభినందిస్తూ ఆమనగల్లు పట్టణంలో బుధవారం సాయంత్రం వివేక విద్యాభారతి ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదులను తుదముట్టించిన సైనికులకు అనుకూలంగా నినాదాలు చేశారు. జైభారత్, జైజవాన్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గోలి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ మొహ్మద్, శివలింగం, మల్లేశ్, కరుణాకర్, అంజు, ఏఎస్సై బాల్‌రెడ్డి, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదిభట్లలో 'మాక్‌డ్రిల్'

ఆదిభట్ల : కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో ఆదిభట్ల పోలీసుస్టేషన్ పరిధిలోని బొంగ్లూర్, వండర్‌లా వద్ద పోలీసుల ఆధ్వర్యంలో మాక్‌డ్రిల్ నిర్వహించారు. భూసేకరణ అధికారి రాజు, డీఆర్వో సంగీత, ఏవో సునీల్, ఆర్డీవో అనంతరెడ్డి, ఎమ్మార్వో సునీతరెడ్డి, సీఐ రాఘవేందర్‌రెడ్డి, ఎస్సైలు రాజు, వెంకటేష్ పాల్గొని రెండు నిమిషాల పాటు సైరన్ మోగించారు. ప్రజలు స్పందించాల్సిన తీరుపై అవగాహన కల్పించారు.

భూ సమస్యలు పరిష్కరించాలి



తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న ఎర్రోళ్ల రాఘవేందర్

కడ్తాల్, మే7(ఆంధ్రజ్యోతి): భూ భారతి నూతన ఆర్‌వోఆర్ చట్టం ద్వారా రైతుల భూ సమస్యలు పరిష్కరించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్ కోరారు. ధరణి పోర్టల్‌లో తప్పిదాల వల్ల రైతులు ఏళ్లకాలంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈమేరకు కడ్తాల తహసీల్దార్ ముంతాజ్‌కు బుధవారం రైతు చుక్కని అంజయ్యతో కలిసి రాఘవేందర్ వినతి పత్రం అందజేశారు. అంజయ్య భూమి అన్మాస్‌పల్లికి చెందిన మరో రైతు పేరిట నమోదైందని, సరిచేసి ఇబ్బందులు తీర్చాలని కోరారు. ఆయా సర్వే నెంబర్లలో ఎలాంటి క్రయ విక్రయాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యామ రాజేశ్, నాయకులు శివగౌడ్, సాయిరాం రెడ్డి, విజేందర్‌రెడ్డి, బాల్‌రాజ్, నిరంజనమ్మ, కృష్ణ, సురేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ 'ఇందిరమ్మ ఇళ్లు'

ఆమనగల్లు, మే 7(ఆంధ్రజ్యోతి): అర్హులైన నిరుపేదలందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి సొంతింటి కలను సాకారం చేస్తుందని ఏఎంసీ మాజీ చైర్మన్ కిషన్‌రెడ్డి తెలిపారు. మాడ్గుల మండల పరిషత్‌కార్యాలయం ఎదుట రూ.5లక్షలతో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్‌హౌజ్ నిర్మాణ పనులను అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. పనులు త్వరగా చేపట్టాలని కోరారు. డీఈఈ సురేశ్, ఇన్‌చార్జి ఎంపీడీవో వేజన్న, తహసీల్దార్ సునిల్, నాయకులున్నారు.

భవన నిర్మాణ కార్మికుల నిరసన

ఆమనగల్లు, మే7(ఆంధ్రజ్యోతి): కార్మికుల ఆరోగ్య పరీక్షల నిర్వహణ, తప్పుడు లెక్కలతో ప్రభుత్వనిధులు దుర్వినియోగం చేస్తున్న సంస్థపై చర్యలు తీసుకోవాలని ఆమనగల్లు భవన నిర్మాణ కార్మికులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల స్క్రీనింగ్‌లో చోటు చేసుకున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. ఆమనగల్లు పట్టణంలో బుధవారం భవననిర్మాణ కార్మికులకు ఆరోగ్య పరీక్షల పేరుతో వచ్చిన సంస్థ సభ్యులను భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు అడ్డుకున్నారు. మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. అనుభవంలేని కంపెనీకి స్క్రీనింగ్ టెస్టుల కాంట్రాక్ట్ ఇవ్వడం, నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. భవననిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు సురేందర్, గౌరవాధ్యక్షుడు యాదయ్య, చంద్రమౌళి, యాదయ్య, జహంగీర్, కృష్ణయ్య, సభ్యులున్నారు.



నిరసన తెలుపుతున్న భవన నిర్మాణ కార్మికులు